క్లుప్తంగా

ఘనంగా సీతారాముల కల్యాణం



ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణ మూల విరాట్‌ల

వల్లూరు : మండలంలోని ఇసుకపల్లెలో వెలసిన శ్రీ సీతారామ ఆలయంలో ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఉదయం ఆలయంలోని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల మూల విరాట్‌లకు అర్చకులు పంచామృత అభిషేకాన్ని నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజల అనంతరం వివిధ హోమాలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



నవగ్రహాలకు పూజలు చేస్తున్న దృశ్యం

చెన్నూరు : మండలం పరిధి రామనపల్లిలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం శ్రీ మహాగణపతి సుబ్రమణ్య ధ్వజ సహిత విగ్రహ ప్రతిష్ఠను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలైన పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాసీమబాబును ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త చింతకుంట వేణుగోపాల్‌రెడ్డి, దేవిరెడ్డి రమాకాంత్‌రెడ్డి, మీగడ కృష్ణారెడ్డి, దేవగుడి భాస్కర్‌రెడ్డి, కాల్వ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో ఆంజనేయస్వామి..



ప్రత్యేక అలంకరణలో శ్రీఅభయాంజనేయస్వామి

లింగాల : మండల పరిధిలోని వెలిదండ్ల గ్రామ సమీపంలోని తిమ్మంపల్లె క్రాస్ రోడ్డు వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలిదండ్ల, కర్ణపాపాయపల్లె, పార్నపల్లె, నేర్జాంపల్లె, దంతెలపల్లె తదితర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా లింగాల, నేర్జాంపల్లె తదితర గ్రామాలకు చెందిన చెక్కభజన బృందాల కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అరటి కాయల మండి ప్రారంభం



అరటి కాయల ఏసీ మండిని ప్రారంభిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని మారుతి హాలు వీధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసిన అరటికాయల ఏసీ మండిని గురువారం మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన అరటి పండ్లను అందించినప్పుడే వ్యాపార అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న, వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరారెడ్డి, నాయకులు పద్మనాభరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన చర్చి ప్రారంభం

లింగాల : మండల కేంద్రమైన లింగాలలో నూతనంగా నిర్మించిన చర్చిని గురువారం లింగాల ఫాస్టర్ తిమోత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పులివెందుల ప్రాంతం నుంచి వచ్చిన ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

పులివెందుల రూరల్ : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ వెంకటసుబ్బయ్య, రాచమల్లు శివశంకరరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్నేహిత అమృతహస్తం సంస్థ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు.

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. అలాగే పట్టణంలోని కడప రోడ్డులో దారుల్ ఉలుమ్ మదర్సాలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా పులివెందుల డీఎస్పీ శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సచివాలయాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహబూబ్ బాషా, పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కృష్ణమూర్తి, జెడ్పీటీసీ ఝాన్సీరాణి, ఎంపీపీ కె.అరుణ, ఏపీఓ వెంకటసుబ్బమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, రైతు భరోసా కేంద్రం ఏఓ శివమోహన్‌రెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేశారు.

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చల్లా గంగాదేవి, ఎంపీడీఓ విజయరాఘవరెడ్డిలు, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగాంజనేయులు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ ధనంజయుడులు జాతీయ పథకాన్ని ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

లింగాల : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అమృత త్రివర్ణ జెండాను ఎగురవేశారు. మండలంలోని పభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు రమాదేవి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఎంఈఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎంపీడీఓ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీలు జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లు, జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, ఉర్దూ పాఠశాలల్లో జెండాను ఎగురవేశారు. స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ యోగాంజనేయులు, ఉర్దూ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ హబీబుల్లా, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ సంధ్యారాణి, స్థానిక ఉషాకిరణ్, స్వామి వివేకానంద, నారాయణ ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.



పులివెందుల : జెండా వందనం చేస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

తొండూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బాలనరసింహులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ హనుమంతు, అన్ని సచివాలయాలలో జెండాను ఎగురవేశారు.

జమ్మలమడుగు : పట్టణంలోని మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పులశివమ్మ అధ్యక్షతన ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి జెండావిష్కరణ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పోరెడ్డి రామలక్షుమ్మ, సింగరయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

■ స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఓ జి.శ్రీనివాసులు, డీఎస్పీ ఎస్.నాగరాజు, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ రాజులు సిబ్బందితో కలిసి గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ప్రజా సంఘాలైన సమతా దళిత్ యునైటెడ్, మహజన సోషల్ పార్టీ నాయకులు జెండావిష్కరణ చేశారు.

జమ్మలమడుగు రూరల్ : గండికోటలో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలను నిర్వహించారు. జుమ్మమసీద్ ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయపతాకాన్ని సర్పంచ్ గురు ఈశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి ఎగురవేశారు.

■ స్థానిక కోర్టు ఆవరణలో జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయవాదులతో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రెడ్డి జాతీయపతాకాన్ని ఎగురువేశారు. ఎంపీడీ ఓ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ పతాకాన్ని ఎగురవేశారు.



జమ్మలమడుగు : జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

మైలరం (జమ్మలమడుగు రూరల్) : మండల కార్యాలయ ఆవరణలో జాతీయపతాకాన్ని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి ఎగురవేశారు. ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, ఎంపీటీటీలు, మండల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులు విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ పి.జగన్నాథ్ త్రివర్ణ పతాకంను ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా వార్డు సచివాలయాలల్లో కౌన్సిలర్లు జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎస్. సూర్యనారాయణరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సీఐ మంజునాథ్‌రెడ్డి, ఎస్‌ఐ వెంకటకృష్ణయ్యలు, కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో శివప్రసాద్, ఎస్‌ఈబీ స్టేషన్ సురేష్‌రెడ్డి, ఆర్టీపీపీలోని పరిపాలన విభాగపు కార్యాలయంలో ఆర్టీపీపీ సీఈ మురళీకృష్ణలు జాతీయ జెండాను ఎగుర వేశారు.



చెన్నూరులో జెండా వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కమలాపురం : కోర్టు కార్యాలయ ఆవరణలో పతాకాన్ని కమలాపురం జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ హరిబాబు ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ శేషాచలపతి ఆధ్వర్యంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి జెండా ఎగురవేశారు. స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయం వద్ద చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, సెక్రటరీ వరప్రసాద్‌రెడ్డి జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ చిన్నపెద్దయ్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అమరేశ్వరీ జెండా ఎగుర వేశారు.

చెన్నూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఎంపీడీఓ గంగనపల్లి సురేష్‌బాబు, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్‌లు మాట్లాడారు.

పెండ్లిమర్రి : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అల్తాఫ్ హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ భాస్కర్‌రాజు, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాతలు జెండాను ఎగరవేశారు.

చింతకొమ్మదిన్నె : మండల ఎంపీడీఓ కార్యాలయంలో రవికుమార్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో గంగయ్య, సీకేదిన్నె పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అరుణ్ రెడ్డి, కొలుములపల్లి సచివాలయంలో ఉప మండలాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు.

వల్లూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి జాతీయ జుండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, వైఎస్‌ఆర్ క్రాంతి పథం కార్యాలయాల వద్ద ఎంపీడీఓ జుబేదా, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో జండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు గంగయ్య, రామకృష్ణారెడ్డి, కుమారుని పల్లె సర్పంచ్ పుత్తా శ్రీనివాసులురెడ్డి, పార్టీ నేత బాలిరెడ్డి, ఎంఈఓ లిల్లెమ్మ, ఈవోపీఆర్‌డీ ప్రసాద్, ఏపీఎం శైలజ, ఏపీఓ పార్థ సారధి, ఏఈఓ సుబ్బనరసయ్యలు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లె : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక పోలీస్టేషన్ వద్ద ఎఎస్‌ఐ రమణయ్య, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సచివాలయాల వద్ద పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



కమలాపురం : జెండాను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి



ముద్దనూరు : విన్యాసాల్లో పాల్గొన్న విద్యార్థులు



పులివెందుల : జాతీయ జెండాను ఎగురవేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



సింహాద్రిపురం: జెండా వందనం చేస్తున్న జెడ్పీటీసీ ఝాన్సీరాణి, ఎంపీడీఓ



ఎర్రగుంట్ల : జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్ పి.జగన్నాథ్



మైలవరం : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి



వల్లూరు : జండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, జడ్పీటీసీలు

120 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

ఎర్రగుంట్ల : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రగుంట్లలో శ్రీగౌతం హైస్కూల్ ఆధ్వర్యంలో 120 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో పట్టణంలోని నాలుగు రోడ్ల కూడాలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల కరస్పాండెంట్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.



టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరిక

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : చెన్నూరు మైనార్టీ కాలనీకి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా, షేక్ మహబూబ్, షేక్ సలీంలకు చెందిన 15 కుటుంబాలు గురువారం రాత్రి కడపలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరుగుతోందన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఆయన తనయుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మైనార్టీల పక్షపాతిగా వారికి మరిన్ని పథకాలను అమలు చేయడమే కాకుండా వారిని అన్ని విధాల ఆదుకోవడం జరుగుతోందన్నారు. గత టీడీపీ హయాంలో మైనార్టీలకు కనీసం ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదన్నారు. నేడు జగనన్న ప్రభుత్వం వారికి పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మైనార్టీలకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తుండడంతో మైనార్టీలు అందరూ వైఎస్సార్‌సీపీపై ధీమాతో ఉన్నారన్నారు. అంతేకాకుండా మరో వారం రోజుల్లో మైనార్టీ కాలనీకి చెందిన వారు పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్సార్‌సీపీ నేతలు ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సాదిక్ అలీ, మండల వైస్ చైర్మన్ ఆర్‌ఎస్‌ఆర్, హస్రత్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వైభవంగా తిరుమలేశుని కల్యాణం

వీరపునాయునిపల్లె : మండలంలోని మొయిళ్లచెరువు గ్రామ సమీపంలోని తిరుమలేసుని కొండపైన వెలసిన శ్రీలక్ష్మి తిరుమలేసుని కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలోని మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. రిటైర్డ్ విద్యుత్ డీఈ బ్రహ్మానందరెడ్డి దంపతులు ఉభయదారులుగా కూర్చున్నారు. భక్తులకు కందుల శ్రీరామిరెడ్డి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

వార్షికోత్సవంలో భాగంగా బండలాగుడు పోటీలను ఆలయ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రం హుజూర్నగర్‌కు చెందిన సుంకి సురేందర్‌రెడ్డి ఎద్దులు మొదటి బహుమతి రూ.70వేలు, కడప జిల్లా బాలుగారిపల్లె ఇందిరెడ్డి రమణారెడ్డి ఎద్దులు రెండవ బహుమతి రూ.50వేలు, అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన రామాంజనేయులు ఎద్దులు మూడవ బహుమతి రూ.40వేలు, కడప జిల్లా కీర్తిపల్లెకు చెందిన చిట్టిబోయిన భరత్‌కుమార్ యాదవ్ ఎద్దులు నాలుగవ బహుమతి రూ.30వేలు, నంద్యాల జిల్లా ముద్దురాళ్లపల్లెకు చెందిన పులి చిన్నఓబుల్‌రెడ్డి ఎద్దులు ఐదవ బహుమతి రూ.20వేలు, కడప జిల్లా ఖాదర్‌బాద్‌కు చెందిన నాగసుబ్బారెడ్డి ఎద్దులు ఆరవ బహుమతి రూ.10వేలు, చదిపిరాళ్లకు చెందిన చల్లా శివారెడ్డి ఎద్దులు ఏడవ బహుమతి రూ.5వేలు నగదును ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.



కల్యాణమహోత్సవంలో కొలువైన ఉత్సవ మూర్తులు

విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

ముద్దనూరు : మండలంలోని ఓబుళాపురం గ్రామం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం, పుల్లారెడ్డి మనవడు నిహాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా విశ్రాంత తెలుగు అధ్యాపకుడు పుల్లారెడ్డి విద్యాసామగ్రిని వితరణగా అందజేశారు. స్థానిక సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి విజయభాస్కర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివనారాయణరెడ్డి, ఉపాధ్యాయుడు సుధాకర్, సీఆర్పీ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదల జీవన ప్రమాణాల పెంపు

ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవన ప్రమాణాలను పెంచిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తాటిమాకులపల్లె గ్రామంలో గురువారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాలలో మహిళలు ఎంపీకి హారతులు పట్టి స్వాగతం పలికారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి కుటుంబం ఈ మూడున్నరేళ్ల కాలంలో లబ్ధి పొందిన పథకాల గురించి చెప్పారు. అనంతరం స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వంద శాతం సంక్షేమ ఫలాలు అందించినట్లు వివరించారు. ప్రజలతో మమేకమై అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చొరవ చూపాలని అధికారులకు ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమంపట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందని.. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలయ్యేలా గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో చర్యలు తీసుకుంటూ.. గ్రామ స్వాపనే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు, ఇంటి స్థలాలు, డీకేటీ, వ్యవసాయ భూములు ఇవ్వాలని ప్రజలు కోరారు. ఇందుకు ఆయన స్పందించి ఆయా శాఖల అధికారులు త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, పావని, ఎం.సులోచన, ఎంపీటీసీలు శ్రీనివాసులు, కళ్యాణి, మాజీ సర్పంచ్ ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథరెడ్డి, రామగంగిరెడ్డి, నాగిరెడ్డి, సోమేశ్వరరెడ్డి, నాగసుబ్బయ్య, రవిశంకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఉత్తయ్య, కృష్ణయ్య, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, విద్యుత్ డీఈ శ్రీకాంత్, హౌసింగ్ ఏఈ సుబ్రమారెడ్డి, తదితర మండల స్థాయి అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

నూర్ బాషా కులాలకు చేయూతనందించాలి

పులివెందుల రూరల్ : నూర్ బాషా దూదేకుల కులాలకు చేయూతనందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని నూర్ బాషా దూదేకుల చైర్ పర్సన్ ఫక్రుబీ కోరారు. గురువారం వేంపల్లె మండలం తాటిమాకులపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని ఆమె కలిశారు. ప్రభుత్వం రెండేళ్లపాటు చైర్మన్ పదవిని పెంచుతూ జీఓ ఇవ్వడంపట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.

ప్రతిభకు పురస్కారం

కడప పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత దిన వేడుకల్లో ప్రతిభ చూపిన అధికారులకు కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్ ప్రశంసాపత్రాలు అందజేశారు.



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి



వెంకటేశ్వర్లు, సీఐ, వేంపల్లె



బాల మద్దిలేటి, సీఐ, పులివెందుల



మంజునాథరెడ్డి, సీఐ, ఎర్రగుంట్ల



శ్రీనివాసులురెడ్డి ఎస్ఐ, చెన్నూరు

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గంగాధరరెడ్డి

లింగాల : గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా లింగాల మండలం ఇప్పట్ల గ్రామ రెవెన్యూ అధికారి గంగాధరరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీభూపతిరాజు రవీంద్రరాజు, ఆ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడుల ఆదేశాల మేరకు కడప పాత కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులు మస్తాన్‌వల్లి అధ్యక్షతన గ్రామ వవెన్యూ అధికారుల నూతన సంఘం అధ్యక్షుడితోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యుల ఆమోదం మేరకు నూతన అధ్యక్షుడుగా గంగాధరరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు గంగాధరరెడ్డి, తదితరులు

గ్రామ వ్యవసాయ సహాయకుడికి రాష్ట్ర ఉత్తమ ప్రతిభ అవార్డు



వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్ చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న వినోద్ కుమార్ ఆచారి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని నిడుజివ్వి గ్రామ రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎస్.వినోద్‌కుమార్ ఆచారికి రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రతిభ అవార్డు లభించిందని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ చేవూరు హరికిరణ్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన తెలిపారు.